4. తోర మగు విశ్వాస నిరీక్షణ – కూరిమి విమలాత్మ వరములు = వారక హృదయాంతరంబులఁ – జేరిచి మము వెలిగించు మని ని ॥న్నడుగు॥
5. మోద మొప్పఁగ నీదు వాక్యము – మేదినిపై బోధపరచెడు – బోధ కులపై శోధనంబులు – పొర్లి రాకుండాదరింప ॥నడుగు॥
6. దురితముల చే భరితు లయ్యెడు – నరులపై నీ కరుణఁ జూపి = గురుతరంబగు మారు పుట్టుక – వరముఁ గుమ్మరించు మని ని ॥న్నడుగు॥
7. రోగములచే సేగి నొందుచు – జాగు సేయక నినుఁ దలఁచుచు = బాగు గోరుచు నున్న భక్తుల – రోగములు వెడలించు మని ని ॥న్నడుగు॥
8. ధరణిపైని మరణ మయ్యెడు – తరుణమందో కరుణా కలితా = పరమ పురమునందుఁజేరి – వర సుఖంబు లనుభవింప ॥నడుగు॥

–విలియం బెర్రి

## 270 సేవకులకొరకైన దీవెన

రా – ముఖారి (చాయ : కరుణసాగర)

తా – ఆది

దీవెనల నిడు దేవా నీదు – సేవకై వెడలెడు దీనులపైఁ = పావనాత్మ నంపుము – పనులలో నడిపింపుము – కేవలంబుగ మా తనువులు నీ – సేవకై యర్పింప గజేయుము ॥దీవెనల॥

1. మాటిమాటికి బాపయుతంబౌ – మార్గమునఁ జను మనసులఁ ద్రుంచి = మేటి క్రీస్తుని నామా – మృతముఁ గ్రోలుచు మేమా – పాటున నాత్మల రక్షణకై – పనులు సల్పఁగ బంపుము కృపచే ॥దీవెనల॥
2. దివ్య బోధ లెదను గల్గి – దీనతను రక్షణ మార్గమును = భవ్యముగ బోధింపఁ – బరమార్థ మెఱిగింప – సేవ్య నేర్పవె దిన దినమును నీ – సేవకాళికి నీ మర్మముల ॥దీవెనల॥
3. దురిత రోగాదులచే మిగులఁ – తూలి చను మనుజాళికి నీవే = పరమ విశ్రాంతి నిడు – వరదుఁడ వంచుఁగడు – వెరవునను బోధింపంగను నీ – వర ములతో నింపుము దాసులను ॥దీవెనల॥
4. గ్రామ సంఘంబులను బడుల – క్షేమముగఁ గాపాడి పెంప = ఓ మహాత్మ నీ కృప – తో మమ్ముఁ గాచి సదా – స్వామి మాలో నీవును నీలో మేము మనగను బ్రోవు మామేన్ ॥దీవెనల॥

–పంతగాని పరదేశి



# బాప్తిస్మము

## 271 ప్రభుని బాప్తిస్మము

రా – ముఖారి తా – ఆది

వినరే నరులారా – మనముల – వేడుకలను మీర = మన, రక్షకుఁడగు – మరియా తనయుని – మహిమలు చెవులార ॥వినరే॥

1. తన కన్నను ముందు – యోహా – నను నతఁ డింపొందు = ఘనతర మగును – ప్రవచనముఁబ – ల్కెను భూజను లందు– ॥వినరే॥
2. అతఁడు యోర్దాను – నదిలో – ఖ్యాతిగ ననుదినమున్ = పాతకులకు బా – ప్తిస్మ మిచ్చు నెడం – ప్రభు వచ్చుటి కరిగెన్ ॥వినరే॥
3. న్యాయము నిలుపుటకై – ప్రభుని వి– ధేయతఁ గనుపఱచి = శ్రేయ పతి బొం – దెను యోహానుని – చేత బాప్తిస్మంబు ॥వినరే॥
4. పరమండల మపుడు – తెరవం – బడి పావురము గతిన్ = పరిశుద్ధాత్మ శు – భప్రభ లీనుచుఁ – ప్రభువు మీఁద వ్రాలెన్ ॥వినరే॥
5. ఆకాశమునుండి – కలిగెను – ప్రాకటమగు రవము = నా కితఁడు ప్రియం – బౌ కుమారుఁడా – నంద మొంది రనుచు ॥వినరే॥
6. అంతట మన కర్త – పరిశుద్ధాత్మ బలము కలిమిన్ = సంతసమున మో – క్ష కుశలవార్తను – జాటంగను దొడఁగెన్ ॥వినరే॥
7. ఆ నిత్య సువార్త – మన మెద – లో నిడి నమ్మినచో = నానందమయం బమృత మేసు ద–యా నిధి మన కొసంగున్ ॥వినరే॥

– పురుషోత్తము చౌదరి

## 272 శిశు బాప్తిస్మము

రా – నాధనామక్రియ తా – ఆట

దేవా శిశువులఁ దెచ్చితిమి – నీవు – దీవించవీరల – దివ్య కృపమీర॥దేవా॥

1. వీరు పొందిన బాప్తిస్మంబు – గురుతు – వీరు నీవా రన – విశదపరపంగా వీరిపైఁ గురిపించు దయను – వేగ – వీరికిఁ గలుగంగ – విజ్ఞాన ధనము ॥దేవా॥